
సాక్షి
కాకినాడ
శనివారం । 22 । జులై । 2023



క్రీడాకోచ్‌కు సత్కారం

పి.గన్నవరం: శాయ్ నుంచి రైఫిల్ షూటింగ్ కోచ్‌గా అర్హత సాధించిన రాజేష్ (ముంగండ)ను జేడీస్ చైర్మన్ వేణుగోపాలరావు శుక్రవారం పి.గన్నవరంలోని సత్కరించారు.



డెల్టాలకు నీరు

ధవళేశ్వరం: కాటన్ బ్యారేజీ నుంచి శుక్రవారం తూర్పు డెల్టాకు 4000, మధ్య డెల్టాకు 2,600, పశ్చిమ డెల్టాకు 4 500 క్యూసెక్కులు వదిలారు.

నిత్యాన్నదానానికి విరాళాలు



ఆత్రేయపురం: వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో నిత్యాన్నదాన పథకానికి గొల్లపూడి వీర వెంకట నాగేంద్రకుమార్, శ్రావణి దంపతులు (విశాఖపట్నం) రూ 50,001, ఎస్.వెంకటరావు, భవాని దంపతులు (కాకినాడ) రూ.10,005 చొప్పున విరాళాలు సమర్పించారు.

న్యూస్‌రీల్

ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక స్పందనకు 14 అర్జీలు



ఎస్సీ,ఎస్టీ ప్రత్యేక స్పందనలో అర్జీలు స్వీకరిస్తున్న జేసీ ఇలక్కియ

కాకినాడ సిటీ: ఎస్సీ, ఎస్టీ వర్గాల సమస్యల పరిష్కారం నిమిత్తం నిర్వహిస్తున్న ప్రత్యేక స్పందనలో అందిన అర్జీలను తప్పనిసరిగా గడువులోపు పరిష్కరించాలని జేసీ ఎస్.ఇలక్కియ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్‌లో స్పందన హాలులో నిర్వహించిన ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక స్పందనలో జిల్లా రెవెన్యూ అధికారి కె.శ్రీధర్‌రెడ్డితో కలసి అర్జీలు స్వీకరించి మాట్లారు. వచ్చిన వినతులను ఆయా శాఖల అధికారులకు పంపించి నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాల్సిందిగా ఆదేశించారు. భూ సమస్యలు, రెవెన్యూ సేవలు, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు, పెన్షన్ తదితర అంశాలపై మొత్తం 14 అర్జీలు స్వీకరించారు. నిర్ణీత గడువులోపు పరిష్కరించాలని ఆమె అధికారులను ఆదేశించారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకు ఉద్యోగుల గ్రీవెన్స్ నిర్వహించారు. వివిధ శాఖల జిలాల స్థాయి అధికారులు, కలెక్టరేట్ ఏవో జీఎస్ఎస్ శ్రీనివాసరావు, వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.

24న వికాసలో జాబ్‌మేళా

కాకినాడ సిటీ: వికాస ఆధ్వర్యంలో ఈనెల 24న జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ కె లచ్చారావు శుక్రవారం తెలిపారు. స్పందన స్ఫూర్తి ఫైనాన్షియల్ లిమిటెడ్‌లో లోన్ ఆఫీసర్స్, బ్రాంచ్ మేనేజర్స్, క్లస్టర్ ఇంటర్నల్ ఆడిటర్, శ్రీగోపాల్ ఆటోమోటివ్ లిమిటెడ్‌లో కంప్యూటర్ ఆపరేటర్, అకౌంటెంట్, డీసీ ఎలక్ట్రీషియన్, టెక్నీషియన్, నిట్ (ఐసీఐసీఐ) బ్యాంక్‌లో రిలేషన్‌షిప్ మేనేజర్, డెక్కన్ కెమికల్స్ కంపెనీలో ట్రైనీ, ఇసుజు మోటర్స్, డిక్సాన్ కంపెనీల్లో టెక్నీషియన్, ఇండస్‌కాఫీ కంపెనీలో టెక్నీషియన్, ఆపరేటర్ ఉద్యోలకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నామన్నారు. అలాగే డీడీయూ జీకేవై స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ద్వారా ట్రైనింగ్ ఇచ్చి ఉద్యోగం కల్పించనున్నారు. పై ఉద్యోగాలకు ఎస్ఎస్‌సీ, ఇంటర్, ఐటీఐ, డిప్లొమో, డిగ్రీ, బిటెక్, ఎంకామ్ ఉత్తీర్ణులైన 35 సంవత్సరాల లోపు అభ్యర్థులు అర్హులన్నారు. వీరికి నెలకు రూ.12 వేలు నుంచి రూ 25 వేలు వరకు జీతం, ఇన్సెంటీవ్స్, భోజనం, వసతి, రవాణా సౌకర్యం ఆయా ఉద్యోగాలను బట్టి ఉంటుందన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు 24వ తేదీ ఉదయం 9 గంటలకు కలెక్టరేట్‌లోని వికాస కార్యాలయం వద్దకు సర్టిఫికెట్స్ జెరాక్స్‌లతో హాజరుకావాలని పీడీ వివరించారు.

కోడింగ్‌పై పట్టుతో ఉపాధి అవకాశాలు

బాలాజీచెరువు: కోడింగ్‌పై పట్టు సాధిస్తే ఉపాధి అవకాశాలు అనేకమని జేఎన్‌టీయూకే ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. కళాశాల అవరణలో శుక్రవారం విద్యార్థులకు కోడింగ్‌పై పట్టు కోసం కోడింగ్ క్రాక్లబ్ ఏర్పాటు చేసి ప్రారంభించారు. ఇంజినీరింగ్ ఫైనల్ ఇయర్ విద్యార్థులు 40 మంది మెంటర్లను క్లబ్‌గా ఏర్పాటు చేసి వీరందరూ మిగతా బ్రాంచ్ విద్యార్థులకు కోడింగ్‌పై అవగాహన కల్పించనున్నారు. వారంలో రెండు గంటల శిక్షణ అందిస్తారన్నారు. అప్టిమల్ కోడింగ్ ఏలా చేయాలి వంటి వాటిని వివరిస్తారన్నారు. టెక్ మహీంద్ర వైస్ ప్రెసిడెంట్ కె.రాజశేఖర్(కెనడా), సీఎస్ఈ హెచ్‌ఓడీ ప్రసాద్, టీపీఓ కరుణ అరవ, వైస్ ప్రిన్సిపాల్ రత్నకుమారి, మోహన్‌రావు, కృష్ణభాస్కర్ పాల్గొన్నారు.

నేడు మంత్రి సీదిరి రాక

కాకినాడ సిటీ: రాష్ట్ర పశుసంవర్ధకశాఖ, మత్స్యశాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీదిరి అప్పలరాజు శనివారం కాకినాడ రానున్నారు. ఆయన పలాస నుంచి స్థానిక ఆర్అండ్‌బి అతిథి గృహం చేరుకుంటారు. అక్కడ నుంచి కాకినాడలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం సాయంత్రం 5.30 గంటలకు పలాస బయలుదేరి వెళతారు.

సివిల్స్, గ్రూప్స్ శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

కాకినాడ సిటీ: యూపీఎస్సీ సివిల్స్–2023, ఏపీపీఎస్సీ పోటీ పరీక్షలు గ్రూప్–1, 2 గ్రూపు సన్నద్ధమయ్యే ఎస్సీ, ఎస్టీ ఇతర కులాలలో పట్టభద్రులైన అభ్యర్థుల కోసం ఉచిత వసతితో కూడిన శిక్షణను ఏపీ స్టడీ సర్కిల్ విశాఖపట్నం, విజయవాడ, తిరుపతిల్లో నిర్వహిస్తున్నట్లు సాంఘిక సంక్షేమశాఖ సంయుక్త సంచాలకుడు డీవీ రమణమూర్తి తెలిపారు. ఈ సెంటర్లలో శిక్షణ పొందేందుకు ఆసక్తిగల అభ్యర్థులు ఆగస్టు 5, 2023 తేదీ లోగా వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవలసిందిగా కోరారు. అభ్యర్థులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వారై ఉండి, కుటుంబ వార్షికాదాయం రూ.6 లక్షల లోపు ఉండాలన్నారు.

రోతలు.. రాతలు

- తప్పుదారి పట్టించేలా ఈనాడు కథనం
- సెజ్‌లో రిజిస్ట్రేషన్లు లేకుండా రైతులకు భూములను తిరిగిచ్చేస్తున్నారని కడుపుమంట
- విషం మాటున విషయం దాచిన వైనం
- రైతుల కోసం అవార్డులు రద్దుచేసినా తప్పేనా..

అభివృద్ధి పనులకు సంబంధించి లోతుపాతుల పరిశీలనలో కూడా ఈనాడు పచ్చ పైత్యం ప్రదర్శిస్తోంది. పత్రిక ఏదైనా ప్రభుత్వం రైతులకు చేస్తున్న ప్రయోజనాన్ని స్వాగతించాలి. లోపాలుంటే హేతుబద్ధంగా ముందుంచి ప్రభుత్వం స్పందించేలా అవకాశం కల్పించాలి. ఇందుకు భిన్నంగా ఈనాడు అభూతకల్పనలతో ప్రభుత్వంపై విషం చిమ్మడమే ప్రధాన అజెండాగా పెట్టుకుంది.'సెజ్ భూములకు అవార్డు నుంచి మినహాయింపు' శీర్షికతో ప్రచురించిన కథనం ఇందులో భాగమే. ఎప్పటి మాదిరిగానే ప్రభుత్వంపై తన అక్కసును వెళ్లగక్కింది.కాకినాడ సెజ్ భూములలో రైతుల ప్రయోజనాల కోసం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చొరవ తీసుకుని ప్రత్యేకంగా ఒక జీవోను తీసుకురావడం ఆ పత్రికకు కడుపు మంటగా మారింది. రైతులకు మేలు తలపెట్టడం కూడా ఇష్టం లేదని తేటతెల్లమైంది.

– సాక్షిప్రతినిధి, కాకినాడ



కాకినాడ తీరంలో ప్రత్యేక ఆర్థిక మండలి(సెజ్) కోసం 2002లో భూ సేకరణకు చంద్రబాబు సర్కార్ నోటిఫికేషన్ ఇచ్చింది. 2006 నుంచి 2011 మధ్య 8120.92 ఎకరాలకు నోటిఫై చేసింది. ప్రభుత్వం 3400.13 ఎకరాలు కొనుగోలు చేసి సెజ్‌కు ఇవ్వగా, 4558.39 ఎకరాలు సెజ్ యాజమాన్యం నేరుగా కొనుగోలు చేసింది. 1219.44 ఎకరాలకు పరిహారం చెల్లించింది. ప్రభుత్వం కొనుగోలు చేసిన 3400.13 ఎకరాలలో 2180 ఎకరాలకు చెందిన 1307 మంది రైతులు అవార్డు తీసుకోలేదు. భూములూ ఇవ్వలేదు. రైతులు తీవ్ర స్థాయిలో ఆందోళన చేస్తున్నారు. అదే సమయంలో విపక్ష నేతగా జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంకల్పయాత్రలో భాగంగా పెరుమాళ్లపురం ఎస్ఈజెడ్ గ్రామంలో పర్యటించారు. అవసరానికి మించి చంద్రబాబు సర్కార్ బలవంతంగా సేకరించిన భూములు రైతులకు తిరిగి ఇచ్చేస్తామని ఆయన రైతులకు హామీ ఇచ్చారు.

మాట నిలబెట్టుకున్న సీఎం జగన్

అధికారంలోకి వచ్చాక జగన్ ప్రత్యేక జీవో తీసుకువచ్చి మాట నిలబెట్టుకుంటున్నారు. 2021 మార్చి 4న జీఓఎంఎస్. నెం.12ను విడుదల చేయించారు. సెజ్ యాజమాన్యం ఇప్పటికే 848.25 ఎకరాలను రైతులకు ఉచితంగా తిరిగి రిజిస్ట్రేషన్ చేసి అప్పగించింది. మిగిలిన 1332.44 ఎకరాల రిజిస్ట్రేషన్‌కు రైతులు ముందుకు రాలేదు. ఇందుకు ఎవరి కారణాలు వారికున్నాయి. రైతుల భూములు తిరిగి వారి పేరున రిజిస్ట్రేషన్ చేసేందుకు ప్రభుత్వం మధ్యవర్తిగా కేఎస్ఈజెడ్ సిద్ధపడింది. భూములు ఇచ్చినప్పుడు ఉమ్మడిగా ఉన్న కుటుంబాల్లో అన్నదమ్ములు విడిపోవడం, తోబుట్టువులు సంతకాలు చేయకపోవడం వంటి కారణాలతో రీ రిజిస్ట్రేషన్ మందగించింది. 353 ఎకరాలకు రిజిస్ట్రేషన్ చేయాల్సివుంది.

అవార్డు నుంచి మినహాయింపుతో ఆనందం

మిగిలిన 980 ఎకరాలు రిజిస్ట్రేషన్ చేయవలసిన అవసరం లేకుండా రైతులకు అప్పగించేలా కలెక్టర్ కృతికాశుక్లా జూన్‌లో ప్రభుత్వానికి నివేదించారు. దీనిపై స్పందించిన సర్కార్ కేఎస్ఈజెడ్ పేరున అవార్డు చేసిన భూములను దాని నుంచి మినహాయించి తాజాగా ఉత్తర్వులు జారీచేసింది. ఈ భూమిని తిరిగి అప్పగించి రెవెన్యూ రికార్డులను సరిచేయాల్సిందిగా ఆదేశించింది. ప్రభుత్వ నిర్ణయంతో ఇప్పటికే రైతుల చేతుల్లో ఉన్న భూములు వారికే చెందుతాయి.

అయితే మరోపక్క ఈ భూముల సరిహద్దులు చెరిగిపోయి స్పష్టత లోపించింది. దీంతో రెండు మండలాల్లో ఎవరి భూమి ఎంత ఉందో నిర్ధారించేందుకు కలెక్టర్ సర్వే బృందాలను ఏర్పాటు చేశారు. రైతులకు ఇబ్బంది లేకుండా పక్కాగా రికార్డుల ప్రకారం ఆగస్టు నాటికి అప్పగించేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నారు. ప్రభుత్వ మానవతా స్పందనను రైతులు, రైతు ప్రతినిధులు సాదరంగా స్వాగతిస్తుంటే ఈనాడు మాత్రం వాస్తవాలను మరుగున పెట్టి రైతుల్లో గందరగోళాన్ని సృష్టిస్తోంది.

నాడు ప్లేటు ఫిరాయించిన బాబు



అధికారంలో ఉన్నప్పుడు ఒక మాట ప్రతిపక్షం**లో ఉన్నప్పుడు** మరో మాట చంద్రబాబు **నైజం. చంద్రబాబు** బినామీల ఆయాచిత లబ్ధికి **రైతుల నోటమ**ట్టికొట్టి సెజ్ కోసం భూ సేకరణ **చేశారు. సెజ్‌ను** రద్దు చేసే వరకు నిద్రపోనని, అధికారంలోకి వచ్చాక సెజ్ భూములు తిరిగి రైతులకు ఇచ్చేస్తామన్నారు. పిఠాపురం నియోజకవర్గం రమణక్కపేటలో ఏరువాక, మూలపేటలో బాధిత రైతులకు హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చాక రైతులపై అక్రమ కేసులు, గృహ నిర్బంధాలతో బలవంతంగా భూములు స్వాధీనం చేసుకున్నారు. వంద మందికిపైనే అక్రమ కేసులు పెట్టారు. ఇంత జరుగుతున్నా నాడు చంద్రబాబు తీరుపై ఒక్క అక్షరం కూడా ఈనాడులో రాసిన దాఖలాలు లేవు. నేడు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో రైతులకు మేలు జరుగుతుంటే మాత్రం రోత రాతలతో రంకెలు వేస్తోంది.

ప్రభుత్వం మానవతా స్పందన



రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఎవరి భూములు వారికి అప్పగించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం ప్రభుత్వం ప్రత్యేకంగా జీవో కూడా విడుదల చేసింది. రైతుల ప్రయోజనాల దృష్ట్యా తీసుకున్న ఈ నిర్ణయాన్ని తప్పుపట్టడం సహేతుకం కాదు. దాదాపు దశాబ్దానికి పైగా రైతులు భూములు తిరిగి ఇచ్చివేయాలని కోరుతున్నారు. ప్రభుత్వం పెద్ద మనసుతో స్పందించి రైతులకు తిరిగి ఇచ్చేయాలనే నిర్ణయం తీసుకుంది.

– కృతికాశుక్లా, కలెక్టర్

చరిత్రలో నిలిచిపోతారు



మాటను నిలబడే కుటుంబం నుంచి వచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సెజ్ రైతుల సమస్యల పరిష్కారం కోసం కమిటీని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చాక కమిటీని నియమించడంతో పాటు మా భూములు మాకు ఇస్తూ రైతులకు నష్ట పరిహారం ఇస్తున్నారు. మాట నిలుపుకున్న సీఎంగా జగన్ చరిత్రలో నిలిచిపోతారు. మా కుటుంబాలలో చీకట్లు తొలగిపోయాయి. ఇప్పుడు అవార్డుతో పని లేకుండా సులువుగా భూములు సొంతం అవుతాయి.

– జ్యోతుల బాబులు, సెజ్ రైతు, రావివారిపోడు, కొత్తపల్లి మండలం

సీఎం జగన్‌కు రుణపడి ఉంటాం



కేఎస్ఈజెడ్ కోసం ఉమ్మడి భూమి 9.66 ఎకరాలు తీసుకున్నారు. ఎందరో నాయకులు వచ్చారు హామీలు ఇచ్చారు. ఎవరూ మాట నిలబెట్టుకోలేదు. ముఖ్యమంత్రి జగన్ ఒక్కరే హామీ నిలబెట్టుకున్నారు. భూమికి బదులుగా అంతే భూమిని తిరిగి ఇచ్చారు.సెజ్ అధికారులే రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చారు. ముఖ్యమంత్రి జగన్‌కు రుణపడి ఉంటాం.

– తలపంటి అప్పారావు, తలపండిపేట, పెరుమాళ్లపురం

రత్నగిరికి భక్తుల తాకిడి

- సత్యదేవుని దర్శించిన 20 వేల మంది
- దేవస్థానానికి రూ.20 లక్షల ఆదాయం

అన్నవరం: రత్నగిరిపై సత్యదేవుని ఆలయానికి శుక్రవారం భక్తులు పోటెత్తారు. సుమారు 20 వేల మంది భక్తులు స్వామివారిని దర్శించి పూజలు చేశారు. సత్యదేవుని వ్రతాలు 1,500 జరిగాయి. సత్యదేవుని దర్శించిన భక్తులు సప్తగోకులంలో గోవులకు ప్రదక్షిణ చేశారు. అనంతరం రావిచెట్టు వద్ద పూజలు చేశారు. అన్ని విభాగాల ద్వారా దేవస్థానానికి రూ.20 లక్షల ఆదాయం వచ్చినట్టు అధికారులు తెలిపారు.రత్నగిరి వాసుడు సత్యదేవుని జన్మ నక్షత్రం 'మఖ' సందర్భంగా శుక్రవారం స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. పండితులు తెల్లవారుజామున రెండు గంటలకు స్వామివారి ఆలయం తెరిచి ప్రత్యేక పూజలు చేశారు. సత్యదేవుడు, అనంతలక్ష్మీ సత్యవతీదేవి అమ్మవారు, శంకరుల మూలవిరాట్‌లకు పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. అనంతరం స్వామి, అమ్మవారు, శంకరులను నూతన పట్టువస్త్రాలతో అలంకరించి భక్తులకు దర్శనాలు కల్పించారు. రత్నగిరిపై యాగశాలలో ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు సత్యదేవునికి ఆయుష్యహోమం నిర్వహించారు. అనంతరం హోమగుండంలో హోమద్రవ్యాలను సమర్పించి పూర్ణాహుతి నిర్వహించారు. వేదపండితులు గొల్లపల్లి ఘనపాఠి, చిట్టి శివ, యనమండ్ర శర్మ, ప్రధానార్చకుడు ఇంద్రగంటి నర్సింహమూర్తి తదితరులు హోమం జరిపారు.

లంకలను తాకుతున్న వరద

సాక్షి, అమలాపురం: గోదావరి వరద ఉరకలెత్తుతోంది. కోనసీమ లంకలను తాకుతూ ప్రవహిస్తోంది. మధ్య లంకలను చుట్టుముట్టింది. గోదావరి నది మధ్యన ఉన్న లంకలకు బాహ్య ప్రపంచం నుంచి వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. పడవల పైనే స్థానికులు, రైతులు రాకపోకలు సాగిస్తున్నారు. గోదావరి నదీపాయల్లో వరద ఉధృతి శుక్రవారం మరింత పెరిగింది. ధవళేశ్వరం బ్యారేజీ వద్ద వరద క్రమేపీ పెరుగుతూండటంతో ఆ ప్రభావం జిల్లాపై శనివారం పడనుంది. అయితే, ఎగువన భద్రాచలం వద్ద మధ్యాహ్నం నుంచి వరద తగ్గుతూండటం, వస్తున్న వరద నీరు కూడా సముద్రంలో వేగంగా కలుస్తూండటంతో ముంపు తీవ్రత అంతగా ఉండదని జిల్లా వాసులు ఊపిరి పీల్చుకుంటున్నారు.

♦ ఆలమూరు, కొత్తపేట, రావులపాలెం, పి.గన్నవరం, అయినవిల్లి, మామిడికుదురు, కపిలేశ్వరపురం, కె.గంగవరం, ముమ్మిడివరం మండలాల్లో గోదావరి నదీపాయల మధ్య ఉన్న లంకలను గోదావరి చుట్టుముట్టింది. ప్రధాన నదికి అనుబంధంగా ఉన్న నదీపాయల్లో వరద ఉరవడి కనిపిస్తోంది. నివాస ప్రాంతాలు కాని లంకల చుట్టూ నీరు చేరింది. రైతులు తమ పాడి పశువులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు.

♦ పి.గన్నవరం మండల పరిధిలోని జి.పెదపూడి లంక, ఉడిమూడిలంక, బూరుగులంక, అరిగెలవారిపేట వద్ద వరద ఉధృతి మరింత పెరిగిందన్నీ



కె.గంగవరం: కోటిపల్లి రేవు వద్ద వరద గోదారి

మండలంలోని చాకలిపాలెం శివారు కనకాయలంక కాజ్‌వే వరద నీట మునిగింది. దీంతో కనకాయలంక, పుచ్చల్లంక గ్రామాలకు వెళ్లేందుకు స్థానికులు పడవలను ఆశ్రయిస్తున్నారు. ఆ లంక గ్రామాల ప్రజలు, విద్యార్థులు మధ్యాహ్నం వరకూ మోకాలి లోతు నీటిలో రాకపోకలు సాగించారు. దీంతో అధికారులు మధ్యాహ్నం బోట్లు ఏర్పాటు చేశారు. కనకాయలంక గ్రామం పశ్చిమ గోదావరి జిల్లా యలమంచిలి మండల పరిధిలోకి వస్తుంది. ఆ మండలానికి వెళ్లాలంటే దొడ్డిపట్ల రేవు దాటాలి. అయితే ఆ గ్రామం నుంచి పి.గన్నవరం మండలం చాకలిపాలేనికి మాత్రమే రోడ్డు ఉంది. దీంతో కనకాయలంక విద్యార్థులు కోనసీమ జిల్లాలోని పాఠశాలలు, కళాశాలల్లో చదువుతున్నారు. వారికి ఏ అవసరం వచ్చినా చాకలిపాలెం వస్తారు. ఏటా ఓ మాదిరి వరదలకే ఈ కాజ్‌వే నీట మునుగుతోంది.

వైఎస్సార్ సీపీలో చేరిన ఆటో కార్మికులు



వైఎస్సార్ సీపీలో చేరిన ఆటోయూనియన్ సభ్యులకు పార్టీ కండువాలు వేసి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే, మాజీ మంత్రి కురసాల కన్నబాబు

కాకినాడ రూరల్: సర్పవరం జంక్షన్‌లోని శ్రీదుర్గా మినీ గూడ్స్ ఆటో యూనియన్ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్ కార్యవర్గం, సభ్యులు శుక్రవారం ఎమ్మెల్యే, మాజీ మంత్రి కురసాల కన్నబాబు సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. వైద్యనగర్ క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో తిమ్మాపురం సర్పంచ్ బెజవాడ సత్యనారాయణ, సర్పవరం గ్రామ నాయకుడు పుల్ల చందు, రమణయ్యపేట రాయుడుపాలెం శేషాద్రినగర్‌కు చెందిన పార్టీ నాయకుడు లింగం రవిల ఆధ్వర్యంలో వీరంతా భారీ సంఖ్యలో పాల్గొన్నారు. సర్పవరం, రమణయ్యపేట, తిమ్మాపురం, వాకలపూడి, వలసపాకల గ్రామాల్లోని టీడీపీ, జనసేనకు చెందిన సుమారు 150మందికి కురసాల కన్నబాబు, నియోజవర్గ అభివృద్ధి కమిటీ కురసాల సత్యనారాయణ పార్టీ కండువాలను వేసి ఆహ్వానించారు. ఆటో కార్మికులు మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ పక్షాన అండగా నిలుస్తామన్నారు. మినీ ఆటోలు పార్కింగ్ కోసం స్టాండ్ ఏర్పాటు చేస్తామని కన్నబాబు వారికి హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిపై అభిమానంతో పెద్ద ఎత్తున తమ పార్టీలో చేరిన ఆటో కార్మికులందరికి కృతజ్ఞతలు తెలియజేశారు. జెడ్పీటీసీ నురుకుర్తి రామకృష్ణ, సీనియర్ నాయకుడు గోపుశెట్టి బాబ్జీ, కరప మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు చింతా ఈశ్వరరావు, రావూరి వెంకటేశ్వరరావు, సేవాదళ్ మండల అధ్యక్షుడు మోకా కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

చేనేత అభివృద్ధికి ప్రభుత్వ సహకారం

వైఎస్సార్ నేతన్న నేస్తం పథకం కింద 2,776 మందికి రూ.6.67 కోట్ల లబ్ధి

కాకినాడ సిటీ: జిల్లాలో వైఎస్సార్ నేతన్న నేస్తం పథకం 5వ విడతలో 2,778 మంది లబ్ధిదారులకు రూ.6.67 కోట్ల మేర లబ్ధి చేకూరుతోందని కలెక్టర్ కృతికా శుక్లా తెలిపారు. అర్హత ఉన్న, సొంత మగ్గం కలిగిన ప్రతి చేనేత కుటుంబానికి ఏడాదికి రూ.24 వేలు చొప్పున ఆర్థిక సహకారం అందించే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెంకటగిరిలో శుక్రవారం ప్రారంభించారు. ఈ నేపథ్యంలో జిల్లా చేనేత, జౌళి శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి కార్యక్రమం కలెక్టరేట్ వివేకానందహాలులో జరిగింది. కలెక్టర్‌తోపాటు జెడ్పీ వైస్ చైర్మన్ బుర్రా అనుబాబు, జిల్లా చేనేత, జౌళి అధికారి కె పెద్దిరాజు, జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన లబ్ధిదారులు ఇందులో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి బటన్ నొక్కి నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో ఆర్థిక సహాయాన్ని జమ చేసిన అనంతరం కలెక్టర్ కృతికా శుక్లా, ప్రజాప్రతినిధులతో కలిసి లబ్ధిదారులకు మెగా చెక్కును అందజేశారు.

సద్వినియోగం చేసుకోవాలి

కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ చేనేత కుటుంబాలకు ఆసరాగా రాష్ట్ర ప్రభుత్వం 2019–20 వైఎస్సార్ నేతన్న నేస్తం పథకాన్ని నుంచి అమలు చేస్తోందన్నారు. దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పెట్టుబడి కోసం, మగ్గాలకు



లబ్ధిదారులకు మెగా చెక్కు అందజేస్తున్న కలెక్టర్ కృతికా శుక్లా, జెడ్పీ వైస్ చైర్మన్ అనుబాబు తదితరులు

ఆధునిక పరికరాలను అనుసంధానం చేసి సరికొత్త డిజైన్లతో వస్త్రాలు నేసేందుకు ఉపయోగించుకోవాలన్నారు. చేనేత నాణ్యత విషయంలో జిల్లా నేతన్నలకు మంచి పేరుందన్నారు. ఉప్పాడ జాంధానీ వన్ డిస్ట్రిక్ వన్ ప్రొడక్టుగా నమోదైనట్లు తెలిపారు. శిక్షణ, డిజైనింగ్, మార్కెటింగ్ తదితరాల్లో చేనేత కార్మికులకు లబ్ధి చేకూర్చేందుకు జిలాలలో మూడు చేనేత క్లస్టర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పద్మశాలి సంక్షేమ సంఘాల ప్రతినిధులు ఎం వీర్రాజు, టి సత్యనారాయణ, ఐ మల్లేశ్, పి సత్యనారాయణ, చక్రధర్, తదితరులతో పాటు జిల్లా చేనేత జౌళి శాఖ అధికారులు డి రాంబాబు, కె గంగరాజు, కె చేతన్, వివిధ మండలాలకు చెందిన చేనేత కార్మికులు పాల్గొన్నారు.

పథకం లబ్ధి వివరాలు

సంవత్సరం	లబ్ధిదారులు	ఆర్థిక సాయం (రూలో)
2019–20	2,509	6,02,16,000
2020–21	2,736	6,56,66,000
2021–22	2,461	5,90,64,000
2022–23	2,676	6,42,24,000
2023–24	2,778	6,66,72,000

మా జీవితాల్లో వెలుగులు



సమాజంలోని అన్ని వర్గాల సంక్షేమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా పథకాలు అమలు చేస్తున్నారు. గతంలో ఎప్పుడూ ఈ స్థాయిలో మా నేతన్నలకు మేలు జరగలేదు. వైఎస్సార్ నేతన్న నేస్తం పథకం మా జీవితాల్లో వెలుగులు నింపింది. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి మా నేతన్నలందరి తరఫున కృతజ్ఞతలు.

– వడిగే లక్ష్మి, జె రామారావుపేట, కాకినాడ అర్బన్.

పెట్టుబడికి సాయం



మా కుటుంబం 30 ఏళ్లుగా చేనేతపై ఆధారపడి జీవిస్తోంది. వైఎస్సార్ నేతన్న నేస్తం పథకం ద్వారా పెట్టుబడి కోసం వెతుక్కోవలసిన అవసరం తప్పింది. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయంతో నూలు, రంగులు వంటి ముడి సామగ్రిని కొనుగోలు చేసుకుంటున్నాం. మగ్గానికి కొత్త పరికరాలను అమర్చి, మంచి డిజైన్లు, క్వాలిటీతో నేల వస్త్రాలను తయారు చేస్తున్నాం.

– బి.వీరభద్రస్వామి, పెద్దాపురం.

బిలియర్డ్స్, స్నూకర్‌లకు శిక్షణ ఇవ్వాలి



అశోక్ శాండిల్యను సత్కరిస్తున్న టౌన్‌హాల్, కాస్మోపాలిటన్ క్లబ్ సభ్యులు

బోట్‌క్లబ్ (కాకినాడ సిటీ): బిలియర్డ్స్, స్నూకర్ విభాగాల్లో శిక్షణ తరగతులు నిర్వహించాల్సిన అవసరం ఉందని అర్జున అవార్డు గ్రహీత, వరల్డ్ బిలియర్డ్స్ చాంపియన్‌షిప్ అశోక్ శాండిల్య అన్నారు. స్థానిక టౌన్‌హాల్‌లో నిర్వహిస్తున్న దక్షిణ భారత బిలియర్డ్స్, స్నూకర్ చాంపియన్‌షిప్ పోటీల్లో ప్రత్యేక అతిథిగా పాల్గొన్న అశోక్‌ను శుక్రవారం టౌన్‌హాల్ కమిటీ అధ్యక్షులు నానాజీ, కాస్మోపాలిటన్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ ఎస్‌వీఎస్ రావు సత్కరించారు. భారతం లక్ష్మీపతి సోమయాజులు మెమోరియల్ టోర్నీ నిర్వహించడంపై హర్షం వ్యక్తం చేశారు. అటువంటి మహనీయుల క్రీడా స్ఫూర్తిని ముందు తరాలవారికి అందించాల్సిన అవసరం మనపై ఉందన్నారు. ఇందుకు తన సహకారం ఉంటుందని అశోక్ ప్రకటించాడు. అనంతరం అంతర్జాతీయ అవార్డు గ్రహీతలు టి.గోపాలకృష్ణ, సుబ్బారావు, ఎం.శ్రీనివాసరావు, రఫత్ హబీబ్, ఆర్.ఉమాదేవి, అన్నపూర్ణ రామచంద్రన్‌లను సత్కరించి జ్ఞాపికలను అందించారు. ఈ టౌన్‌హాల్ కమిటీ కార్యదర్శి పాబోలు చిన్నపున్నయ్య, సంయుక్త కార్యదర్శి వీవీ సుబ్రహ్మణేశ్వరరావు, కోశాధికారి ఎం.సూర్యనారాయణరాజు, టోర్నమెంట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

పంట కాలువలోకి స్కూల్ వ్యాన్
విద్యార్థులకు త్రుటిలో తప్పిన ముప్పు



రామేశ్వరంలో పంట కాలువలోకి దూసుకు వెళ్లిన స్కూల్ వ్యాన్

సఖినేటిపల్లి: మండలంలోని రామేశ్వరం గ్రామంలో శుక్రవారం ఒక ప్రైవేటు స్కూల్ వ్యాన్ అదుపుతప్పి పంట కాలువలోకి దూసుకు వెళ్లింది. ఆ సమయంలో వ్యాన్‌లో 16 మంది విద్యార్థులు ప్రయాణిస్తున్నారు. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు హుటాహుటిన సహాయక చర్యలు చేపట్టారు. వారి చొరవతో విద్యార్థులందరూ ప్రమాదం నుంచి సురక్షితంగా బయట పడ్డారు. సమాచారం అందుకున్న స్థానిక ఏఎస్సై సత్యారావు, సిబ్బంది, ఎంఈఓ కిషోర్ కుమార్ ఘటనా స్థలానికి వెళ్లారు. పిల్లలను ఎంఈఓ పరామర్శించారు. ఈ ఘటనపై స్కూల్ యాజమాన్యంతో సమీక్షించారు. స్కూల్ వ్యాన్ నిర్లక్ష్యంగా నడిపి, ప్రమాదానికి కారకుడైన డ్రైవర్‌పై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై రాము చెప్పారు.

కల నెరవేరకుండానే.. తిరిగిరాని లోకాలకు..

- రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి
- పోలీసు ఉద్యోగాలకు ప్రాథమిక అర్హత సాధించిన మృతుడు
- ఉద్యోగంలో చేరకుండానే విషాదాంతం

పిఠాపురం: చిన్నప్పటి నుంచీ అతడికి పోలీసు అవాలనే బలమైన కోరిక. బాగా చదువుకుని, మంచి ప్రాక్టీస్ చేసి, పోలీసు ఉద్యోగానికి అర్హత సాధించాడు. కొద్ది రోజుల్లో ఉద్యోగంలో చేరే అవకాశం ఉంది. ఆ కల నెరవేరకుండానే కారు రూపంలో వచ్చిన మృత్యువు అతడి ఆశలను ఆవిరి చేసి, తిరిగిరాని లోకాలకు తీసుకుపోయింది. ఈ హృదయ విదారక సంఘటనకు సంబంధించి పిఠాపురం పోలీసులు తెలిపిన వివరాలివీ.. పిఠాపురం పట్టణంలోని అగ్రహారానికి చెందిన సన్నంగి సత్యనారాయణ, అప్పలకొండ దంపతులకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. వారిలో చిన్న కుమారుడైన దుర్గాప్రసాద్ (26) డిగ్రీ చదువుకున్నాడు. చదువుకుంటూనే పోలీసు ఉద్యోగాలకు శిక్షణ పొందాడు. ఇటీవల రాష్ట్ర పోలీసు నియమకాలకు నిర్వహించిన ప్రాథమిక పరీక్షల్లో అర్హత సాధించాడు. తరువాత సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్(సీఐఎస్ఎఫ్)కు నిర్వహించిన రాత పరీక్షలో కూడా అర్హత సాధించిన దుర్గాప్రసాద్ మరో రెండు రోజుల్లో మెడికల్ టెస్టుకు వెళ్లాల్సి ఉంది. ఆదివారం తన అన్న కుమారుడి పుట్టిన రోజు వేడుకలు ఉండటంతో కేక్ తీసుకు రావడానికి బయలుదేరాడు. పిఠాపురం రాపర్తి సెంటర్ వద్దకు వచ్చేసరికి 216 జాతీయ రహదారిపై గొల్లప్రోలు వైపు నుంచి కాకినాడ వెళుతున్న ఒక కారు దుర్గాప్రసాద్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన అతడిని 108లో పిఠాపురం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం కాకినాడ ప్రభుత్వాస్పత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలో దుర్గాప్రసాద్ మృతి చెందాడు. తమకు న్యాయం చేయాలని కోరుతూ మృతుడి బంధువులు జాతీయ రహదారిపై రాస్తారోకో చేశారు. వారితో పిఠాపురం సీఐ వైఆర్‌కే శ్రీనివాస్ చర్చలు జరపడంతో ఆందోళన విరమించారు. దుర్గాప్రసాద్ మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం కాకినాడ ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

ఈ ప్రమాదంపై పిఠాపురం పట్టణ ఎస్సై జగన్మోహన్ కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు. పోలీసుగా చూడాలన్న కోరిక నెరవేరకుండానే దుర్గాప్రసాద్ కానరాని లోకాలకు వెళ్లిపోయాడంటూ అతడి తల్లిదండ్రులు, అన్న, అక్కలు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.



ప్రమాదానికి కారణమైన కారు



108లో దుర్గాప్రసాద్

గుండెపోటుతో యువకుని మృతి



కాకినాడ జీజీహెచ్‌లో శ్యామ్ మృతదేహం

కాకినాడ క్రైం: గుండెపోటుతో 24 ఏళ్ల ఎస్సై ఉద్యోగ అభ్యర్థి ప్రాణాలు కోల్పోయాడు. బాపట్ల జిల్లా పావులూరు గ్రామానికి చెందిన జొన్నలగడ్డ శ్యామ్‌డిస్ కొద్ది నెలల క్రితం కాకినాడలోని ఓ శిక్షణ కేంద్రంలో ఎస్సై పోటీ పరీక్షల శిక్షణ కోసం చేరాడు. హాస్టల్‌లో ఉంటూ తరగతులకు హాజరయ్యేవాడు. కొద్ది రోజుల క్రితం నుంచి తన సీనియర్లతో కలిసి అశోక్ నగర్‌లో ఓ గదిలో ఉంటున్నాడు. ఈ క్రమంలో శ్యామ్ గురువారం రాత్రి రూం బయట నిద్ర పోయాడు. శుక్రవారం తెల్లవారుజామున గదిలోకి వచ్చి సీనియర్ ఉదయ్‌తో తనకు గుండెల్లో అసాధారణంగా ఉందని చెప్పాడు. కాసేపట్లో తగ్గిపోతుందని సర్ది చెప్పుకొని మళ్లీ నిద్ర పోయే ప్రయత్నం చేశాడు. కాసేపటి తర్వాత నొప్పి మొదలైందని చెప్పాడు. దీంతో ఉదయ్ తక్షణమే స్పందించి ద్విచక్ర వాహనంపై కాకినాడ జీజీహెచ్‌కు తీసుకెళ్లాడు. వైద్యులు ఈసీజీ పరీక్షల చేసి, గుండెల్లో సమస్య ఉందని గుర్తించారు. ట్రోపోనిన్ ఐ పరీక్షకు సిఫారసు చేశారు. ఈలోపు ఇంజక్షన్ చేశారు. తరువాత కొద్ది సేపటికి శ్యామ్ వాంతులు చేసుకున్నాడు. వైద్యులు వార్డులో చేరాలని సిఫారసు చేశారు. పడకకు ఇద్దరు చొప్పున ఉన్నారని తన వల్ల కాదని రూముకు వెళ్లి పోయాడు. అలా వెళ్లిన కొద్ది సేపటికి ముక్కు నుంచి నురగ రావడంతో ఉదయ్ అప్రమత్తమై ఆటోలో జీజీహెచ్‌కు తరలించాడు. అప్పటికే అచేతనంగా ఉన్న శ్యామ్‌ను పరీక్షించిన వైద్యులు మార్గం మధ్యలోనే మృతి చెందాడని తెలిపారు.

ద్విచక్ర వాహనం ఢీకొని వృద్ధురాలి మృతి

ఉప్పలగుప్తం: స్థానిక పోలీస్ స్టేషన్ సమీపాన ద్విచక్ర వాహనం ఢీకొని, తీవ్రంగా గాయపడిన వృద్ధురాలు ఆస్పత్రిలో మృతి చెందింది. ఎస్సై జి.వెంకటేశ్వర రావు, స్థానికుల కథనం ప్రకారం.. మండలంలోని గొల్లవిల్లి పంచాయతీ పరిధి ఇందిరా నగర్‌కు చెందిన ఎం.పుల్లమ్మ (70) బ్యాంకు పని నిమిత్తం గురువారం ఉప్పలగుప్తం వచ్చింది. తిరిగి గొల్లవిల్లి వైపు నడుచుకుంటూ వెళ్తున్న ఆమెను ఉప్పలగుప్తం పంచాయతీ పరిధి మధురపేటకు చెందిన ఓ యువకుడు ద్విచక్ర వాహనంపై వెళ్తూ వెనుక నుంచి ఢీకొట్టాడు. తీవ్రంగా గాయపడిన పుల్లమ్మను స్థానికులు 108లో అమలాపురం ఏరియా ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో అక్కడి నుంచి కాకినాడ జీజీహెచ్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పుల్లమ్మ శుక్రవారం మృతి చెందింది. ఆమె మృతదేహానికి శవ పరీక్షలు నిర్వహించి, మనవడు జగదీష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

ఉప్పుటేరు వద్ద మృతదేహం లభ్యం

కాకినాడ క్రైం: స్థానిక జగన్నాథపురం ఉప్పుటేరు తీరానికి ఒక వ్యక్తి మృతదేహం కొట్టుకువచ్చింది. కాకినాడ రూరల్ మండలం రామేశ్వరానికి చెందిన కర్రి వెంకట రమణ (47) భార్య రెండేళ్ల క్రితం అనారోగ్యంతో చనిపోయింది. అప్పటి నుంచీ అతడు మానసిక వేదనకు గురయ్యాడు. ఈ నేపథ్యంలో పలుమార్లు ఇంటి నుంచి వెళ్లిపోగా కుటుంబ సభ్యులు వెతికి తీసుకొచ్చేవారు. ఈ క్రమంలోనే గత శనివారం ఇంటి సమీపంలో ఉన్న దుకాణానికి వెళ్లిన రమణ తిరిగి ఇంటికి చేరలేదు. ఊహించని విధంగా అతడి మృతదేహం పూర్తిగా ఉబ్బిపోయిన స్థితిలో గురువారం అర్ధరాత్రి ఉప్పుటేరు తీరానికి కొట్టుకువచ్చింది. వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు.

బైక్, సెల్‌ఫోన్ వదిలి..
కాకినాడ వాసి అదృశ్యం



పోలినాటి భవానీ శంకర్ (ఫైల్)

ఆల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్): రోడ్ కం రైల్ బ్రిడ్జిపై బైక్, సెల్‌ఫోన్ వదిలి కాకినాడ జగన్నాథపురానికి చెందిన పోలినాటి భవానీ శంకర్ (28) అదృశ్యమయ్యాడు. దీనిపై అతడి భార్య జ్యోత్స్న అంజలి శుక్రవారం టూటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసుల కథనం ప్రకారం.. రోడ్ కం రైల్ బ్రిడ్జిపై గురువారం సాయంత్రం ఒక బైక్, దాని కవర్‌లో సెల్‌ఫోన్ కనిపించాయి. దీనిపై సమాచారం అందడంతో టూటౌన్ పోలీసులు అక్కడకు చేరుకున్నారు. బైక్, సెల్‌ఫోన్ కాకినాడ జగన్నాథపురానికి చెందిన భవానీ శంకర్‌విగా గుర్తించారు. దీంతో అతడి భార్య జ్యోత్స్న అంజలికి సమాచారం అందించారు. శుక్రవారం ఆమె టూటౌన్ పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు. తన భర్త భవానీ శంకర్ కనిపించడం లేదని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు టూటౌన్ ఎస్సై ఎస్.మురళీకృష్ణ కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు. భవానీ శంకర్ గోదావరిలో ఆత్మహత్యకు పాల్పడ్డాడా లేక అక్కడ బైక్, సెల్‌ఫోన్ వదిలి ఎక్కడికైనా వెళ్లిపోయాడా అనే కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. భవానీ శంకర్ ఆచూకీ తెలిసిన వారు టూటౌన్ ఇన్‌స్పెక్టర్ 94407 96576 ఫోన్ నంబరుకు సమాచారం అందించాలని ఎస్సై మురళీకృష్ణ తెలిపారు.

శిశు విక్రయ యత్నాలకు బ్రేక్



సుబ్బలక్ష్మితో మాట్లాడుతున్న అధికారులు, స్థానిక నేతలు



పసికందుతో తల్లి సుబ్బలక్ష్మి

జగ్గంపేట: మతిస్థిమితం లేని తల్లి తనకు పుట్టిన నెలల పసికందును విక్రయించడానికి చేస్తున్న ప్రయత్నాలను ఐసీడీఎస్ అధికారులు అడ్డుకున్నారు. ఐసీడీఎస్ సీడీపీఓ పూర్ణిమ కథనం ప్రకారం .. జగ్గంపేట రత్నంపేటకు చెందిన బుద్దాల సుబ్బలక్ష్మికి మతిస్థిమితం లేదు. తల్లి అప్పలరాజు ఆమెకు నంద్యాలకు చెందిన వ్యక్తితో వివాహం చేసింది. పండంటి ఆడబిడ్డకు సుబ్బలక్ష్మి నంద్యాలలో జన్మనిచ్చింది. అనంతరం అత్తవారింటి నుంచి పసిబిడ్డతో జగ్గంపేటలోని తల్లి వద్దకు చేరింది. మతిస్థిమితం లేకపోవడంతో సుబ్బలక్ష్మి పసిబిడ్డను వదిలి తిరగడం, ఆలనాపాలనా చూడకపోవడంతో ఆమె పసిబిడ్డను ఎవరికైనా ఇస్తే పెంచుకుంటారని తల్లి అప్పలరాజు భావించింది. ఈ విషయం తన దృష్టికి రావడంతో ఐసీడీఎస్ అధికారి పూర్ణిమ అక్కడకు చేరుకున్నారు. ఉప సర్పంచ్ బండారు రాజా, వైఎస్సార్ సీపీ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి ఒమ్మి రఘురాం, వైద్య అధికారుల సమక్షంలో పసికందును స్వాధీనం చేసుకున్నారు. సుబ్బలక్ష్మిని కాకినాడలోని వన్‌స్టాప్ సెంటర్‌కు, పసికందును బాలల సంరక్షణ కేంద్రానికి తరలించారు. ఈ కార్యక్రమంలో బాలల సంరక్షణ కేంద్రం సూపర్‌వైజర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Education

DISTANCE EDUCATION

■ ఇంటర్ ఫెయిలయ్యారా ! చింతించవద్దు - Join Inter One Sitting. Govt. Recognised Board. Exams : October - 2023. (C) Vijayawada : 89774 25849, 91333 40140 [V- 2030]

■ టెన్త్, ఇంటర్ వన్ సిట్టింగ్ రెగ్యులర్ ఇంటర్‌లో ఫెయిలయిన వారికి కట్టుకునే అవకాశం. డిగ్రీ & పీజీ, సైన్స్ & ఆర్ట్స్, MBA, BLi.Sc. నాగార్జున, ఆంధ్ర, వెంకటేశ్వర యూనివర్సిటీల ఎగ్జామ్స్ అన్నీ మా కాకతీయ విద్యాసంస్థలలో జరుగును. 100% పాస్. అడ్మిషన్లు జరుగుచున్నవి. కాకినాడ దగ్గరలో గల గొల్లపాలెం, రాజమండ్రి, ఆత్రేయపురం. ఫోన్ : 99494 82757, 98495 82043 [V-2014]

Real Estate

FLAT FOR SALE

■*** కాకినాడలో మెగా గేటెడ్ కమ్యూనిటీలో Sft. 3,800/-లకే 1,2,3,4 BHK Flats. 80% బ్యాంక్‌లోన్. ఆఫర్ కొద్దిరోజులు మాత్రమే. ✆ : 95152 55355; 99484 68074 [R-1199301]

స్థలం అమ్మబడును

■ రాజమండ్రి - దివాన్ చెరువు హైవేకి దగ్గర్లో 250 చ॥గ॥లు దక్షిణ ఫేసింగ్ స్థలం అమ్మబడును. (గజం 11,000) సెల్: 8885559808, 8885499099. [C-785907]

HOUSE FOR SALE

■RJY నేతాజి నగర్ 11వ వీధిలో E/N 2B/R గ్రౌండ్, 1st ఫ్లోర్ 116 గజాలు ఇల్లు అమ్మకము. ✆ : 96405 33443, 98666 90041 [R-6012]

■రాజమండ్రి బొమ్మూరులో హైవేకు అనుకుని జీపీఆర్ రోడ్‌లో 150 చ॥గ॥ స్థలంలో నూతనంగా నిర్మించిన G+1, 2 షాపులు కమర్షియల్ బిల్డింగ్ అమ్మకం. ✆ : 62810 41205 [R-4648]

Services

■ అతి తక్కువ వడ్డీతో ఇల్లు, వ్యక్తి గత, టేక్ ఓవర్, మార్టిగేజ్ లోన్స్ కలవు. CIBIL స్కోర్ తక్కువ ఉన్న ఫైనాన్స్ ఇవ్వబడును. ఏజెంట్లు కావలెను. సంప్ర: 7997441253 [P- 1167917]

BUSINESS OFFER

■S.Foundationకంపెనీకిప్రాతినిధ్యంవహించడానికి ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలో కనీస అర్హతను కల్గి మంచి నైపుణ్యం కల్గిన ఏజెంట్స్ కావలెను. జీతం+Incentives ఇవ్వబడును.9045058168. [T-1191473]

GOLD FINANCE

■బంగారము బ్యాంకులలో, ప్రైవేట్, ఫైనాన్స్‌లలో తనఖాలలో ఉన్నవి మాత్రమే విడిపించి కొనబడును. వేలంలో ఉన్న బంగారం విడిపించి తక్కువ గడువు తోటి తనఖా ఇవ్వబడును. ✆ : 73966 71666 [R-6002]

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 91699 22299 [B-2367]

Wanted

■పార్ట్‌టైం/ఫుల్‌టైం మంచి ఆదాయం వెల్‌నెస్ ఇండస్ట్రీలో వెల్‌నెస్ కోచ్‌లుగా పని చేయుటకు కావలెను. 18 సం॥లు నిండిన అందరూ అర్హులే. ట్రైనింగ్ ఇవ్వబడును. సంప్ర: RJY. ✆ : 80962 25555 [R-1171852]

■రాజమండ్రిలో ప్రా॥కం॥, స్పిన్నింగ్ మిల్స్, షోరూమ్స్, ATMS లో సెక్యూరిటీ గార్డ్సు, సె॥సూపర్ వైజర్స్, జీ॥ 10 to 15 వేలు. రూం + భో. రాజ్ సెక్యూరిటీ దేవి చౌక్, రాజమండ్రి. ✆ : 93922 69369 [R-51]

■ స్టార్ హోమ్‌కేర్ HYD వృద్ధులకు, పేషెంట్లకు సేవ చేయుటకు బేబీకేర్, ఇంటి / వంట పనికి స్త్రీ/పు కావలెను. జీతం : 16,000/- టూ 30,000/- రూ+భో ఉచితం. ఫోన్ : 94904 82881, 94904 62881 [V-794678]

■ ఈశ్వర హోమ్ హెల్త్‌కేర్‌లో పని చేయుటకు అనుభవం గల నర్సులు (ANM/GSM/B.Sc) & కేర్‌టేకర్స్ కావలెను. జీతం + PF + ఉచిత హాస్టల్. సంప్ర: 73373 13349, 73373 13323 [B-344]

■ న్యూ బ్రాంచ్ ఆఫీస్‌లో టీం లీడర్స్, రిటైర్డ్, గృహిణులు, స్టూడెంట్స్, నిరుద్యోగులు అర్జెంటు జాయిన్. P/T: 18,500/-, F/T: 23,000/- Work with Team. 6301174077 [G-787592]

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను.ఫ్రీ వసతి+ భోజనం. జీతం: 18K ఏజెంట్ కమీషన్. 3K. Ph: 9848571888 [HA-424]

■ ఓల్డ్ రికార్డ్సు చూసి న్యూ రికార్డ్సు రాయుటకు స్త్రీ పురుష అభ్యర్థులు 12 మంది కావలెను. నెలకు జీతం : 12000/-. ఫోన్ : 72074 45296 [V-6195]

■ కష్టలెస్సీ కాదు. VIPఇంట్లో పెద్దవాళ్లని చూసుకోవడానికిM/Fఆయా,నర్సులు,వంట చేయువారు ,RMP& డాక్టర్స్ కావలెను. జీ.12000-35000/-, ఫ్రీ రూమ్+ భోజనం. Hyd. ఫోన్ : 7995365999 [HA-422]

■జీతం: రూ.20,000/-,2 వీలర్, 4 వీలర్ టెక్నికల్ ఫీల్డ్‌లో అనుభవం ఉన్న ఆఫీస్ ఇన్‌ఛార్జ్. శ్రీదేవి హోండా, ఆథరైజ్డ్ డీలర్ : హోండా టూ వీలర్స్, టూ టౌన్ పోలీస్ స్టేషన్ దగ్గర, మెయిన్‌రోడ్, కాకినాడ. ✆ : 94909 98888 [R-53]

■ డెలివరీ బాయ్స్ (ఈస్ట్ గోదావరి జిల్లాలోని అన్ని మండలాలకు) కావలెను. జీతం : 13-19 వేలు, బోనస్ : 2 వేలు, మొబైల్ బిల్ : 250, పెట్రోల్ : 3.32 రూ/కి.మీ, ఇన్సెంటివ్స్, PF + ESI కలవు. # Delhivery.com, సెల్ : 8688344059, 9052560690, 7989274184. [A-776790]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఇండియన్ బ్యాంక్ Indian Bank — జోనల్ ఆఫీస్ రాజమండ్రి

డోర్ నెం.79-3-7, 3వ అంతస్థు, ఆర్‌టిసి కాంప్లెక్స్ (క్రోమా బిల్డింగ్), ఆర్‌కె ప్లాజా, రిలయన్స్ పెట్రోల్ బంక్ ఎదురుగా, రాజమండ్రి, తూ.గో.జిల్లా, ఆం.ప్ర.533101. ఫోన్ నెం.: 0883-2439988 / 2477488, ఈ-మెయిల్ ఐడి : ZORAJAHMUNDRY@indianbank.co.in

అపెండిక్స్-IV-A (నిబంధన 8(6) అంశాలు చూడండి)

స్థిరాస్తులు విక్రయమునకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002లోని రూల్ 8(6) & 6(2) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

అందుమూలముగా సాధారణ ప్రజానీకానికి ముఖ్యంగా "ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)"లకు నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా, సెక్యూర్డు క్రెడిటార్‌కు తనఖా పెట్టిన / ఛార్జీ చేసిన దిగువ తెలిపిన స్థిరాస్తులను ఇండియన్ బ్యాంక్, బ్రాంచ్ (సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారిచే భౌతికంగా/నిర్మాణాత్మకంగా/లాంఛనముగా (ఏది వర్తించునో అది) స్వాధీనం చేసుకున్న సదరు స్థిరాస్తులను బ్యాంకు వారికి రావలసిన బకాయిలు (తేది.19-07-2023 నాటికి) రాబట్టుకునేందుకు "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" ప్రాతిపదికన ఇ-వేలం ద్వారా తేది.23-08-2023 న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించటమైనది.

మోరంపూడి రోడ్ బ్రాంచ్, రాజమండ్రి

1 ఋణగ్రహీత & హామీదారు పేర్లు మరియు చిరునామా : శ్రీ దుర్గం సాదు సుందర్ సింగ్, తండ్రి : డి.ఎల్.కృపానందం, ప్లాటు నెం. యస్1, 2వ అంతస్థు, డి.నెం.102-9-451/యస్1, ప్రశాంతి రెసిడెన్సీ, 9వ వీధి, నేతాజీనగర్, బొమ్మూరు, రాజమండ్రి, తూర్పు గోదావరి జిల్లా. హామీదారు : 2. శ్రీమతి దుర్గం కృపా దాయాకుమారి, భర్త : సాదు సుందర్ సింగ్, డి.నెం.102-9-451/యస్1, 2వ అంతస్థు, ప్రశాంతి రెసిడెన్సీ, 9వ వీధి, నేతాజీనగర్, బొమ్మూరు, రాజమండ్రి, తూర్పు గోదావరి జిల్లా.
తేది.19-07-2023 నాటికి రావలసిన బకాయి మొత్తం : రూ.26,96,766/- & భవిష్య వడ్డీ + వర్తించు ఛార్జీలు.
స్థిరాస్తుల వివరములు : తూర్పు గోదావరి జిల్లా, రాజమహేంద్రవరం రూరల్, బొమ్మూరు గ్రామం, నేతాజీ నగర్, 9వ వీధి, ఆర్.యస్.నెం.7/2, ప్లాటు నెం.17 లోని మొత్తం విస్తీర్ణం 210 చ.గ.లలోని డి.నెం.102-9-451/యస్1 తో గల "ప్రశాంతి రెసిడెన్సీ" నందు 2వ అంతస్థులోని 32.00 చ.గ.లు అవిభాజ్యపు మరియు అనిర్దేశపు వాటా, 1100 చ.అ.లు ప్లింత్ ఏరియాతో గల రెసిడెన్షియల్ ఫ్లాటు శ్రీ దుర్గం సాదు సుందర్ సింగ్ గారికి చెందినది.
రిజర్వు ధర : రూ.31,55,000/- ధరావత్తు మొత్తం : రూ.3,20,000/- ఆస్తి ఐడి నెం. : IDIB504425684891

2 ఋణగ్రహీత & హామీదారు పేర్లు మరియు చిరునామా : 1. శ్రీ కరు రాజబాబు, తండ్రి : మణిరాజు, డి.నెం.2-101/ఏ1, యల్లవరం, అడ్డతీగల మండలం, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-533428. హామీదారు : 2. శ్రీ వరుపుల సుబ్బారావు, తండ్రి : సూర్యారావు, డి.నెం.4-94, లింగపర్తి గ్రామం, ఏలేశ్వరం మండలం, తూర్పు గోదావరి జిల్లా-533429.
తేది.19-07-2023 నాటికి రావలసిన బకాయి మొత్తం : రూ.49,99,939/- & భవిష్య వడ్డీ + వర్తించు ఛార్జీలు.
స్థిరాస్తుల వివరములు : 1. శ్రీ వరుపుల సుబ్బారావు గారి పేరున గల 947 చ.గజముల విస్తీర్ణం గల రెసిడెన్షియల్ ఇల్లు మరియు ఖాళీ స్థలము లోని 1. తూర్పు గోదావరి జిల్లా, ఏలేశ్వరం మండలం, లింగపర్తి గ్రామం మరియు పంచాయితీ, రిజిస్టర్డు డాక్యుమెంట్ నెం.986/2011, తేది.11/04/2011 ప్రకారం గల ఆర్.యస్.నెం.494/2, డోర్ నెం.4-94 సమీపంలోని 888.33 చ.గ.లు విస్తీర్ణం గల భూమి. 2. తూర్పు గోదావరి జిల్లా, ఏలేశ్వరం మండలం, లింగపర్తి గ్రామం మరియు పంచాయితీ, ప్రత్తిపాడు యస్ఆర్‌ఓ నందలి తేది.11-04-2011, రిజిస్టర్డు డాక్యుమెంట్ నెం.986/2011 ప్రకారం ఆర్.యస్.నెం.494/2, డి.నెం.4-94 సమీపాన 58.66 చ.గ.లు విస్తీర్ణం గల భూమి అందలి గ్రౌండ్ మరియు ఫస్ట్ ఫ్లోర్‌తో గల ఆర్‌సిసి రూఫ్ భవనము.
రిజర్వు ధర : రూ.35,53,000/- ధరావత్తు మొత్తం : రూ.3,56,000/- ఆస్తి ఐడి నెం. : IDIB061412950801

3 ఋణగ్రహీత & హామీదారు పేర్లు మరియు చిరునామా: 1.శ్రీ చింత శివ సతీష్, తండ్రి : సాంబశివ రావు (లేటు), డి.నెం.4-124/2, సాయి కృష్ణా నగర్, వేమగిరి, ధవళేశ్వరం, రాజమండ్రి, తూర్పు గోదావరి జిల్లా-533125. సహ-ఋణగ్రహీత: 2.శ్రీమతి చింత శివ పుష్పావతి, భర్త: సాంబశివరావు (లేటు), డి.నెం.4-124/2, సాయి కృష్ణానగర్, వేమగిరి, ధవళేశ్వరం, రాజమండ్రి, తూర్పుగోదావరి జిల్లా-533125.
తేది.19-07-2023 నాటికి రావలసిన బకాయి మొత్తం : రూ.34,24,439/- & భవిష్య వడ్డీ + వర్తించు ఛార్జీలు.
స్థిరాస్తుల వివరములు : రాజమహేంద్రవరం రూరల్, కొలమూరు గ్రామం మరియు గ్రామ పంచాయితీ, ఆర్.యస్.నెం.409/1ఎ, 410/1ఎ, 411/1, 411/2, 411/3, 411/4, 411/5 & 412, ప్లాటు నెం.31 లోని సమీప డోర్ నెం.4-32, 500.00 చ.గ.లు మొత్తం విస్తీర్ణంలో 305.47 చ.గ.లు లో గల రాజ్ తేజ్ రెసిడెన్సీ నందు 27.77 చ.గ.లు అవిభాజ్యపు వాటా (1/11వ వాటా) విస్తీర్ణంతో క్రింది అంతస్థు నందు 1100 చ.అ.లు ప్లింత్ ఏరియాతో గల ఫ్లాటు నెం.జి-102, రాజమండ్రి యస్ఆర్‌ఓ నందలి రిజిస్టర్డు డాక్యుమెంట్ నెం.9077/2017, తేది.17-10-2017 ప్రకారం గల ఆస్తి.
రిజర్వు ధర : రూ.25,75,000/- ధరావత్తు మొత్తం : రూ.2,58,000/- ఆస్తి ఐడి నెం. : IDIB504131493381

సూర్యారావు పేట కాకినాడ బ్రాంచ్, కాకినాడ

4 ఋణగ్రహీత & హామీదారు పేర్లు మరియు చిరునామా : శ్రీ చవిటిపల్లి సతీష్ చంద్ర లక్ష్మీనారాయణ, తండ్రి : సూర్యారావు, డి.నెం.2-18-23/2, మున్సిపల్ హైస్కూల్ ఎదురుగా, వెంకట నగర్, వార్డు - 44, కాకినాడ, తూర్పు గోదావరి జిల్లా-533003
తేది.19-07-2023 నాటికి రావలసిన బకాయి మొత్తం : రూ.34,98,733/- & భవిష్య వడ్డీ + వర్తించు ఛార్జీలు.
స్థిరాస్తుల వివరములు : తూర్పు గోదావరి జిల్లా, తాళ్ళరేవు మండలం, జి.వేమవరం గ్రామ పంచాయితీ, చిన జియర్‌స్వామి ఆశ్రమం దగ్గర, యస్.యస్.నెం. 238-1, 2 240/1, ప్లాటు నెం.25, ఎల్.పి.నెం.36/2017/ఆర్ 57/1986, తో మాధవపట్నం (గ్రా), పంచాయితీ సెక్రటరీ వారు జారీ చేసిన ఎల్.పి.నెం.36/2017/ఆర్ వారి ఆమోదిత లే అవుట్ ప్లాను ప్రకారం ప్లాటు నెం.25 మరియు 183 చ.గ.లు విస్తీర్ణం.
రిజర్వు ధర : రూ.10,20,604/- ధరావత్తు మొత్తం : రూ.1,02,000/- ఆస్తి ఐడి నెం. : IDIBSRPKKD10

5 ఋణగ్రహీత & హామీదారు పేర్లు మరియు చిరునామా : 1. శ్రీ ఉప్పెల్ల వీర వెంకట సత్య గోపాల కృష్ణ, తండ్రి : వీర రాఘవులు, డి.నెం.44-4-17/4, గోపీనాథ్ నగర్, వెంకటనగర్, గైగోలుపాడు, రమణయ్యపేట, తూర్పు గోదావరి జిల్లా.
తేది.19-07-2023 నాటికి రావలసిన బకాయి మొత్తం : రూ.34,07,323/- & భవిష్య వడ్డీ + వర్తించు ఛార్జీలు.
స్థిరాస్తుల వివరములు : తూర్పు గోదావరి జిల్లా, తాళ్ళరేవు మండలం, జి.వేమవరం గ్రామ పంచాయితీ, జి.వేమవరం (గ్రా), యస్.యస్.నెం. 238-1, 2 240/1 మరియు 238/2ఎ, 238/2బి లలోని ప్లాటు నెం.24, ఎల్.పి.నెం.36/2017/ఆర్ తో రాజమండ్రి, టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ డైరెక్టర్ వారిచే జారీ చేయబడిన ప్లాటు నెం.9 మరియు 183.33 చ.గ.లు విస్తీర్ణం.
రిజర్వు ధర : రూ.10,20,604/- ధరావత్తు మొత్తం : రూ.1,02,000/- ఆస్తి ఐడి నెం. : IDIBSRPKKD14

6 ఋణగ్రహీత & హామీదారు పేర్లు మరియు చిరునామా : 1. శ్రీమతి వనుము వెంకటలక్ష్మి, భర్త : వనుము రాజేంద్ర ప్రసాద్, డి.నెం. 13-345, జననిధి స్కూల్ వెనుక వైపు, రఘుదేవపురం, సీతానగరం మండలం-533287. సహ-ఋణగ్రహీత : 2. శ్రీ రాజేంద్ర ప్రసాద్, తండ్రి : వెంకటేశ్వర్లు, డి.నెం.13-345, జననిధి స్కూల్ వెనుక వైపు, రఘుదేవపురం, సీతానగరం మండలం.
తేది.19-07-2023 నాటికి రావలసిన బకాయి మొత్తం : రూ.35,36,385/- & భవిష్య వడ్డీ + వర్తించు ఛార్జీలు.
స్థిరాస్తుల వివరములు : తూర్పు గోదావరి జిల్లా, తాళ్ళరేవు మండలం, తాళ్ళరేవు యస్ఆర్‌ఓ, జి.వేమవరం గ్రామ పంచాయితీ, జి.వేమవరం (గ్రా), యస్.యస్.నెం.238-1, 2 240/1 మరియు 238/2ఎ & 2బి లలోని ప్లాటు నెం.1, ఎల్.పి.నెం.36/2017/ఆర్ తో రాజమండ్రి, టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ డైరెక్టర్ వారిచే జారీ చేయబడిన ప్లాటు నెం.1 మరియు 216.67 చ.గ.లు విస్తీర్ణం.
రిజర్వు ధర : రూ.14,35,906/- ధరావత్తు మొత్తం : రూ.1,44,000/- ఆస్తి ఐడి నెం. : IDIBSRPKKD12

7 ఋణగ్రహీత & హామీదారు పేర్లు మరియు చిరునామా : 1. శ్రీ మహమ్మద్ ఖాజా మొహిద్దీన్, తండ్రి : మహమ్మద్ ఐనుమా, డి.నెం.16-22-79/2డి. సత్య నగర్, డైరీ ఫారం సెంటర్, కాకినాడ, తూర్పు గోదావరి జిల్లా-533001.
తేది.19-07-2023 నాటికి రావలసిన బకాయి మొత్తం : రూ.37,84,764/- & భవిష్య వడ్డీ + వర్తించు ఛార్జీలు.
స్థిరాస్తుల వివరములు : తూర్పు గోదావరి జిల్లా, తాళ్ళరేవు మండలం, తాళ్ళరేవు యస్ఆర్‌ఓ, జి.వేమవరం గ్రామ పంచాయితీ, జి.వేమవరం (గ్రా), యస్.యస్.నెం.157/2, ప్లాటు నెం.10, 11, ఎల్.పి.నెం.43/2012 తో రాజమండ్రి, టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ డైరెక్టర్ వారిచే జారీ చేయబడిన 141.94 చ.గ.లు విస్తీర్ణం.
రిజర్వు ధర : రూ.10,49,681/- ధరావత్తు మొత్తం : రూ.1,05,000/- ఆస్తి ఐడి నెం. : IDIBSRPKKD07

8 ఋణగ్రహీత & హామీదారు పేర్లు మరియు చిరునామా : 1. శ్రీ కనిగిరి కనకారావు, తండ్రి : అప్పారావు, డి.నెం.65-17-26, ద్వారకానగర్, కనకమహాలక్ష్మి నగర్ దగ్గర, కాకినాడ, తూర్పు గోదావరి జిల్లా - 533001
తేది.19-07-2023 నాటికి రావలసిన బకాయి మొత్తం : రూ.35,78,660/- + వర్తించు ఛార్జీలు.
స్థిరాస్తుల వివరములు : తూర్పు గోదావరి జిల్లా, తాళ్ళరేవు మండలం, జి.వేమవరం గ్రామ పంచాయితీ, జి.వేమవరం (గ్రా) యస్.యస్.నెం. 157/2, ప్లాటు నెం.10, ఎల్.పి.నెం.43/2012 తో రాజమండ్రి, టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ డైరెక్టర్ వారిచే జారీ చేయబడిన 141.75 చ.గ.లు విస్తీర్ణం.
రిజర్వు ధర : రూ.14,44,665/- ధరావత్తు మొత్తం : రూ.1,45,000/- ఆస్తి ఐడి నెం. : IDIBK525001

మాధవపట్నం బ్రాంచ్, కాకినాడ

9 ఋణగ్రహీత & హామీదారు పేర్లు మరియు చిరునామా : 1. శ్రీ రేవు ప్రసాద్ బాబు, తండ్రి : రేవు ధనరాజ్‌పాల్, డి.నెం.22/164, పోలీస్ క్వార్టర్స్, అయ్యప్ప గుడి దగ్గర, కాకినాడ, తూర్పు గోదావరి జిల్లా-533003. హామీదారు : 2. శ్రీ సీకోటి అనిల్ కుమార్, తండ్రి : యేసురత్నం, డి.నెం.11-4-49, రాధాలపేట, పిఠాపురం, కాకినాడ, తూర్పు గోదావరి జిల్లా-533450
తేది.19-07-2023 నాటికి రావలసిన బకాయి మొత్తం : రూ.30,36,659/- & భవిష్య వడ్డీ + వర్తించు ఛార్జీలు.
స్థిరాస్తుల వివరములు : తూర్పు గోదావరి జిల్లా, కాకినాడ రూరల్ మండలం, గంగనపల్లి గ్రామ పంచాయితీ, గంగనపల్లి గ్రామంలోని, డోర్ నెం.4-59, యస్.నెం.93/1 వద్ద 888 చ.గ.లు మొత్తం విస్తీర్ణంలో గల "శ్రీ వీరభద్ర నివాస్" రెసిడెన్షియల్ కాంప్లెక్స్ నందు 60 చ.గ.లు అవిభాజ్యపు మరియు అనిర్దేశపు వాటాతో , 1120 చ.అ.లు ప్లింత్ ఏరియా (కామన్ ఏరియా, కార్ పార్కింగ్ మరియు బాల్కానీలతో సహా), మొదటి అంతస్థులోని ఫ్లాటు నెం.ఎఫ్-1 యావదాస్తి.
రిజర్వు ధర : రూ.24,50,000/- ధరావత్తు మొత్తం : రూ.2,50,000/- ఆస్తి ఐడి నెం. : IDIB067095100051

సర్పవరం రోడ్ బ్రాంచ్, కాకినాడ

10 ఋణగ్రహీత & హామీదారు పేర్లు మరియు చిరునామా : మెస్సర్స్ వెంకటేశ్వర ఫ్రోజెన్ ఫుడ్స్, డి.నెం.11-17-11 బ్లాకు, ఓల్డ్ లలిత రైస్‌మిల్, యానాం రోడ్డు, తూరంగి, కాకినాడ అర్బన్, 2. శ్రీ లక్కల వీర వెంకట రమణ, తండ్రి : లక్కల బాబూరావు, డి.నెం.3-76/511, యేనుగు బండ కాలనీ, వేలంగి (గ్రా), కరప మండలం-533260, 3. శ్రీ కె.సుబ్రహ్మణ్యం, తండ్రి : కందుకూరి లక్ష్మి నారాయణ, డి.నెం.44-10-13, కాలే వారి వీధి, దుర్గమ్మ గుడి దగ్గర, కాకినాడ, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-533001. 4. శ్రీ జి.శ్రీనివాస రావు, తండ్రి : జి.తిరుపతి రావు, డి.నెం.1-4/13, కె.కొప్పాక గ్రామం, అనకాపల్లి మండలం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్--531019, 5. శ్రీ ఎ.వెంగళ రావు, తండ్రి : ఆరుమిల్లి వెంగయ్య, డి.నెం.39-7-39, తిలక్ వీధి, దూది మిల్ సెంటర్, సూర్యనారాయణపురం, కాకినాడ (అర్బన్), తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-533001. 6. శ్రీ యస్.శ్రీనివాస్, తండ్రి : యస్.తాతారావు, డి.నెం.70-14-14/2, సిద్ధార్థ నగర్, గుదారిగుంట, కాకినాడ, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ - 533003.
తేది.19-07-2023 నాటికి రావలసిన బకాయి మొత్తం : రూ.27,39,567/- & భవిష్య వడ్డీ + వర్తించు ఛార్జీలు.
స్థిరాస్తుల వివరములు : తూర్పు గోదావరి జిల్లా ప్రస్తుతము కాకినాడ జిల్లా, కరప మండలం, తాళ్ళరేవు యస్ఆర్‌ఓ, వేలంగి గ్రామ పంచాయితీ, వేలంగి (గ్రా), యస్.నెం.241 లోని ఎ.4.52 సెంట్లు మొత్తం విస్తీర్ణంలో ఎ.0.42 సెంట్లులో 150 చ.గ.లు విస్తీర్ణం గల స్థలము మరియు 150 చ.గ.ల స్థలములో నిర్మించిన అసెస్‌మెంట్ నెం.465 క్రింద డి.నెం.3-115తో గల ఆర్‌సిసి గ్రౌండ్ ఫ్లోర్ పర్సాపు మరియు 1వ అంతస్థు రెసిడెన్షియల్ భవనము ఆస్తి.
రిజర్వు ధర : రూ.27,59,000/- ధరావత్తు మొత్తం : రూ.2,75,000/- ఆస్తి ఐడి నెం. : IDIB068604351001

సర్పవరం బ్రాంచ్, కాకినాడ

11 ఋణగ్రహీత & హామీదారు పేర్లు మరియు చిరునామా : 1. మెస్సర్స్ అనుపమ ఎంటర్‌ప్రైజ్, ప్రొప్రయిటర్ : శ్రీ దేవభక్తుల ప్రవీణ్‌కుమార్, డి.నెం.11-4-61, రాధాలపేట, అంబేద్కర్ సెంటర్, పిఠాపురం, తూ.గో.జిల్లా, ఆం.ప్ర.-533450, 2. శ్రీ దేవభక్తుల ప్రవీణ్‌కుమార్, డి.నెం.11-4-61, రాధాలపేట, అంబేద్కర్ సెంటర్, పిఠాపురం, తూ.గో.జిల్లా, ఆం.ప్ర.-533450. 3. శ్రీమతి విశారపు లక్ష్మి, భర్త : లేటు విశారపు సత్యనారాయణ, నివాసం డి.నెం.4-98, ఫ్లాటు నెం.303, బాలాజీ అపార్ట్‌మెంట్స్, సుందర్‌నగర్, రమణయ్యపేట గ్రామం, కాకినాడ, ఆం.ప్ర.-533005, హామీదారులు : 4. శ్రీ విశారపు వెంకట సుబ్రహ్మణ్య శ్రీనివాస రావు, తండ్రి : లేటు విశారపు సత్యనారాయణ, డి.నెం.4-98, ఫ్లాటు నెం.303, బాలాజీ అపార్ట్‌మెంట్స్, సుందర్‌నగర్, రమణయ్యపేట గ్రామం, కాకినాడ, ఆం.ప్ర-533005, మరియు 5. శ్రీ విశారపు త్రినాధరావు, తండ్రి : లేటు విశారపు సత్యనారాయణ, (1) నివాసం : 9-13-107, న్యూ రేసపువానిపాలెం, పెట్రోల్ బంక్ వీధి ఎదురుగా, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530013. (2) నివాసం ఫ్లాటు నెం.4-108/13, బి-2, లక్ష్మి ఐశ్వర్య పవర్స్, రమణయ్యపేట, కాకినాడ-533005
తేది.19-07-2023 నాటికి రావలసిన బకాయి మొత్తం : రూ.10,05,208/- & భవిష్య వడ్డీ + వర్తించు ఛార్జీలు.
స్థిరాస్తుల వివరములు : తూర్పు గోదావరి జిల్లా ప్రస్తుతము కాకినాడ జిల్లా, పిఠాపురం సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్, పిఠాపురం పంచాయితీ, ఆం.ప్ర.-533450, పిఠాపురం వారి తేది.10-09-2014 న ఆమోదించిన ప్లాను బిఎ నెం.225/2014/బి1, చర్యలతో పాత యాదవ వీధి, యస్.నెం.250/1 లోని 99.00 చ.మీ.లు విస్తీర్ణంలో డి.నెం.13-1-52 తో గల రెసిడెన్షియల్ భవనము ఆస్తి
రిజర్వు ధర : రూ.39,34,000/- ధరావత్తు మొత్తం : రూ.3,93,400/- ఆస్తి ఐడి నెం. : IDIB505008045681

భాస్కర్‌నగర్ బ్రాంచ్, కాకినాడ

12 ఋణగ్రహీత & హామీదారు పేర్లు మరియు చిరునామా : 1.మెస్సర్స్ కెపిపి కాయిర్ ఇండస్ట్రీస్, ప్రొప్రైటర్ : శ్రీమతి కరుణ శివాజి షిండే, భర్త : శ్రీ బలం ప్రసాద్, ప్లాట్ నెం.6-ఎ1, ఎపిఐఐసి, ఇండస్ట్రియల్ ఎస్టేట్, ఫేజ్-1, పెద్దాపురం, కాకినాడ, తూ॥గో॥జిల్లా-533437. 2.కరుణ శివాజీ షిండే, కెరాఫ్ శ్రీ బాలం ప్రసాద్ రావు, ప్లాటు నెం.5-ఎ1, ఐడిఎ ఫేజ్-1, దేవి సీ ఫుడ్స్ దగ్గర, పిడిబి రోడ్డు, పెద్దాపురం, కాకినాడ జిల్లా - 533437, 3. శ్రీ బలం ప్రసాద్ రావు, తండ్రి : శ్రీ బలం నాగభూషణ రావు, డి.నెం.7-340, ఎ ఎ స్కూల్, తాటిపాక, రాజోల్ మండలం, తూ.గో.జిల్లా-533249.
తేది.19-07-2023 నాటికి రావలసిన బకాయి మొత్తం : రూ.55,08,204.29 పై. & భవిష్య వడ్డీ + వర్తించు ఛార్జీలు.
స్థిరాస్తుల వివరములు : తూర్పు గోదావరి జిల్లా, పెద్దాపురం గ్రామం & మండలం, పెద్దాపురం మున్సిపాలిటీ, ఏపిఐఐసి - ఐఏఎల్ఏ ఇండస్ట్రియల్ పార్క్ ఫేజ్ నెం.1, లే అవుట్ సబ్-డివిజన్ నెం.3933/2000/ఆర్, యస్.నెం.890(పి), ప్లాటు నెం.5-ఎ/1 గా గల 1046.50 చ.గ.లు లేదా 875.00 చ.మీ.లు విస్తీర్ణం గల స్థలము అందలి సూపర్ స్ట్రక్చర్ తో సహా.
రిజర్వు ధర : రూ.1,02,50,000/- ధరావత్తు మొత్తం : రూ.10,02,000/- ఆస్తి ఐడి నెం. : IDIB065735560961

అమలాపురం బ్రాంచ్, అమలాపురం

13 ఋణగ్రహీత & హామీదారు పేర్లు మరియు చిరునామా : 1. బొంతు సురేష్‌బాబు, తండ్రి: వెంకటేశ్వరరావు, డి.నెం.2, కొండవరం, అమలాపురం, తూ॥గో॥జిల్లా-533221, 2. పరమట చిట్టిబాబు, తండ్రి : సత్యనారాయణ, డి.నెం.1-71, నవరప్పాలెం, వన్నె చింతలపూడి, సమనస, అమలాపురం, తూ॥గో॥జిల్లా.
తేది.19-07-2023 నాటికి రావలసిన బకాయి మొత్తం : రూ.12,45,895/- & భవిష్య వడ్డీ + వర్తించు ఛార్జీలు.
స్థిరాస్తుల వివరములు : తూర్పు గోదావరి జిల్లా, అమలాపురం, రామనగరువు గ్రామ పంచాయితీ మరియు అమలాపురం గ్రామం, జిరాయితీ మెట్ట భూమి ఆర్.యస్.నెం.797/1-2, ఎల్.పి.నెం.95/93, ప్లాటు నెం.28, 272 చ.గ.లు విస్తీర్ణం గల ఆస్తి.
రిజర్వు ధర : రూ.16,18,000/- ధరావత్తు మొత్తం : రూ.1,62,000/- ఆస్తి ఐడి నెం. : IDIB067042807451

* పైన తెలిపిన అన్ని ఆస్తులకు వర్తించును.
* ఆస్తి/లు పై ఋణభారములు ఏవైనా ఉన్నవో : లేవు

బిడ్ పెంపుదల మొత్తం రూ.10,000/- లు గా నిర్ణయించడమైనది.

ఇ-వేలం తేది & సమయం : 23-08-2023, ఉదయం గం.10.00 నుండి సాయంత్రం గం.04.00 ల వరకు

వేలం బిడ్ ఫారం మరియు నియమ నిబంధనల కొరకు మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ MSTC Ltd వారి వెబ్‌సైట్ (www.mstcecommerce.com/auction/home/ibapi) నందు చూడవలసినదిగా బిడ్డర్స్‌కు సలహా ఇయ్యబడమైనది. ఇ-వేలం పూర్తి విధానం సాంకేతిక సహాయం కొరకు MSTC హెల్ప్‌డెస్క్ నెంబర్ 033-23400020/23400021/23400022 మరియు సర్వీస్ ప్రొవైడర్స్ వద్ద లభించు ఇతర హెల్ప్‌లైన్ నెంబర్లను సంప్రదించండి. MSTC Ltd తో రిజిస్ట్రేషన్ స్టేటస్ కొరకు దయచేసి ibapiop@mstcecommerce.com ను మరియు EMD స్టేటస్ కోసం ibapifin@mstcecommerce.comను సంప్రదించవచ్చును. ఆస్తి వివరాలు మరియు ఆస్తి యొక్క ఛాయాచిత్రం కోసం మరియు వేలం యొక్క నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి https://ibapi.in ను సందర్శించగలరు. ఈ పోర్టల్‌కు సంబంధించిన వివరాల కోసం దయచేసి హెల్ప్‌లైన్ నెంబర్ 18001025026 మరియు 011-41106131 ను సంప్రదించండి. https://ibapi.in మరియు www.mstcecommerce.com వెబ్‌సైట్‌లో ఆస్తి కోసం చూస్తున్నప్పుడు పైన పేర్కొన్న ఆస్తి ఐడి నెంబర్‌ను ఉపయోగించి బిడ్డర్లు వెతకగలరు.

తేది : 21.07.2023, ప్రదేశం : రాజమండ్రి సం/- అధీకృత అధికారి